

బీఆర్ఎస్ అభ్యర్థి వనమా ప్రచారంలో ముందు భాగాన నడుస్తున్న మహిళలు

# ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయం


- ప్రతి గడపకూ పథకాలు అందిస్తున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే..
- మరోసారి గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందాం
- కొత్తగూడెం ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటేశ్వరరావు

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 27: ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని కొత్తగూడెం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రతి గడపకూ పథకాలు అందిస్తున్నది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఇంతమంచి ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకోవడం ద్వారా నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. కొత్తగూడెం పట్టణంలో సోమవారం పర్యటించిన ఆయన.. పెద్దబజార్, చిన్నబజార్‌లలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపారులు స్వచ్ఛందంగా వచ్చి ఆయనకు మద్దతు తెలిపారు. పలు వార్డుల్లో మహిళలు బొట్టు పెట్టి మంగళ హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల విధానాల వల్లనే పెద్ద పెద్ద వ్యాపార సంస్థలు ఇక్కడికి వచ్చి షాపింగ్ మాళ్లను, వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేస్తున్నాయని అన్నారు. తద్వారా ఇక్కడి యువతకు కూడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. వ్యాపారులతోపాటు పేద, మధ్య తరగతి ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని కోరారు. అలాగే, వివిధ వర్గాల పేదల కోసం ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు విశేష ఆదరణ లభిస్తోందని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనకు అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు కాపు సీతాలక్ష్మి, కాసుల ఉమారాణి, కంభంపాటి లీలారాణి, సాహెరాబేగం, బాలశెట్టి సత్యభామ, బోయిన విజయ్‌కుమార్, వై.శ్రీనివాసరెడ్డి, మాచర్ల రాజకుమారి, కాసుల వెంకట్, కంభంపాటి దుర్గాప్రసాద్, దూడల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అఖండ విజయాన్ని అందించండి

- ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం
- దుమ్ముగూడెం ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం, నవంబర్ 27: నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాని, ఈ ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించాలని బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు కోరారు. సీఎం కేసీఆర్‌తోనే భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. దుమ్ముగూడెం మండలంలో సోమవారం పర్యటించిన ఆయన.. దంతెనం, తూరుబాక, రేగుబల్లి, సీతారాంపురం తదితర గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దంతెనం గ్రామానికి వచ్చిన వెంకట్రావుకు గ్రామస్తులు, మహిళలు పూలమాలలు వేసి పూలుచల్లుతూ తిలకం దిద్దుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను, నియోజకవర్గంలో చేయాల్సిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికుడినైన తనను ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. స్థానికేతరుల వల్లనే ఈ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన ఈ నియోజకవర్గాన్ని గత 55 ఏళ్లుగా ఏ ప్రభుత్వమూ పట్టించుకోలేదని విమర్శించారు. తనను గెలిపిస్తే సీఎం కేసీఆర్ సహకారంతో మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, రేసు లక్ష్మి, తెల్లం సీతమ్మ, జానీపాషా, తునికి కామేశ్, దామెర్ల శ్రీనివాస్, శ్రీకాంత్, కొత్తా మల్లేశ్వరరావు, మాణిక్యాలరావు, అల్లాడి వంశీ, అచ్యుతరావు, వినయ్, పుష్పరాజు, నర్సింహారావు, తడికల వినోద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారానికి వచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రావుకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

# వరదల్లో నేనే.. ఆపదలో నేనే..

- మరి ఖమ్మం ప్రజల కష్టాల్లో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల ఎక్కడ?
- గొంగళిపురుగులా ఉన్న ఖమ్మాన్ని సీతాకోకచిలుకలా మార్చా..
- హైదరాబాద్ తరువాత ఆ స్థాయిలో ఖమ్మం నగరాన్ని తీర్చిదిద్దా..
- మరింత అభివృద్ధి కోసం మరోసారి నన్ను దీవించి గెలిపించండి
- ఖమ్మం ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, నవంబర్ 27: ఖమ్మం ప్రజలు ఆపదలో ఉన్న వేళ తానే అండగా ఉన్నానని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. చివరికి ఖమ్మంలో వర్షాలు వచ్చినా, మున్నేటి వరదలు వచ్చినా తానే ఎదురెళ్లి నగర ప్రజలను ఒడ్డుకుచేర్చానని గుర్తుచేశారు. మరి ఎన్నో గొప్ప పనులు చేశానంటూ చెప్పుకుంటున్న కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల.. ఖమ్మం ప్రజలు కష్టాల్లో ఉన్న వేళ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. కరోనా వేళ సాయమందించారో, వరదల వేళ వచ్చి బురదలో దిగి భుజం అందించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో సోమవారం పర్యటించిన ఆయన.. 23, 43, 46, 48, 53, 57 డివిజన్లలో రోడ్‌షోలలో మాట్లాడారు. ఈ ఎన్నికలు ఖమ్మం భవిష్యత్‌కి సంబంధించిన ఎన్నికలని అన్నారు. వాటి ఫలితాలు మన తలరాతను నిర్దేశిస్తాయని అన్నారు. అందుకని ప్రజలందరూ ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అంతటి స్థాయిలో ఖమ్మాన్ని తీర్చిదిద్దానని అన్నారు. ఖమ్మం అభివృద్ధి గురించి మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు కూడా చాలా సందర్భాల్లో గొప్పగా చెప్పారని గుర్తుచేశారు. ఖమ్మం ఎలా అభివృద్ధి చెందిందో చెప్పేందుకు ఇంతకుమించిన నిదర్శనం ఏమీ ఉండదని అన్నారు. 40 ఏళ్లుగా ప్రజల కోసం పనిచేస్తున్నానని చెప్పుకుంటున్న తుమ్మల.. మొన్న వచ్చిన మున్నేరు వరదల్లో ఖమ్మం ప్రజలను కనీసం పలుకరించిన పాపనపోలేదని విమర్శించారు. ఖమ్మం మూడో పట్టణాన్ని మున్నేరు వరదలు చుట్టిముట్టిన వేళ అర్ధరాత్రిన వెళ్లి ప్రజలను కాపాడుకున్నానని అన్నారు. అంతటితోనే ఆగిపోకుండా విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి రిటైనింగ్ వాల్ మంజూరు చేయించానని గుర్తుచేశారు. గతంలో గొంగళిపురుగులా ఉన్న ఖమ్మం నగరాన్ని తాను నేడు సీతాకోకచిలుకలా తీర్చిదిద్దానని గుర్తుచేశారు. ఎక్కడా దిక్కులేక ఇప్పుడు ఖమ్మమొచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల.. ఈ అభివృద్ధి అతనే చేసినట్లుగా చెప్పుకుంటుండడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇలాంటి వ్యక్తిని ఈ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ మరింత అభివృద్ధి కోసం మరోసారి తనను దీవించి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆర్‌జేసీ కృష్ణ, కూరాకుల నాగభూషణం, పడాల నాగరాజు, కన్నం వైష్ణవీ ప్రసన్నకృష్ణ, తోట గోవిందమ్మ రామారావు, పగడాల శ్రీవిద్య, మెంతుల శ్రీశైలం, కనకం భద్రయ్య, విజయ్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.



ఖమ్మంలో నగరంలో బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్ రోడ్‌షోకు హాజరైన జనం

# సీఎం కేసీఆరే రాష్ట్ర ప్రజలకు కొండంత అండ

- వారి సంక్షేమం కోసమే ఆయన నూతన మ్యానిఫెస్టోను తెచ్చారు
- ఈ ఎన్నికల్లో గెలిచాక దానిని అమలు చేసి ఫలాలు అందిస్తారు
- మణుగూరు ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు

మణుగూరు టౌన్, నవంబర్ 27: తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం పరితపిస్తుంటారని ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పినపాక నియోజకవర్గ అభ్యర్థి రేగా కాంతారావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆయన కొండంత అండగా నిలుస్తున్నారని అన్నారు. వారి సంక్షేమం కోసం అనేక పథకాలను అమలుచేస్తున్నారని గుర్తుచేశారు. ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని స్పష్టం చేశారు. మణుగూరు మండలం, పట్టణంలో సోమవారం పర్యటించిన ఆయన.. పలు కాలనీలు, గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకూ మరిన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు ఆయన నూతన మ్యానిఫెస్టోను రూపొందించారని అన్నారు. ఈ ఎన్నికల్లో గెలిచిన వెంటనే దానిని అమలు చేస్తారని అన్నారు. దాంతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకూ మరిన్ని సంక్షేమ ఫలాలు అందుతాయని వివరించారు. ప్రజలను మభ్యపెట్టే మాయమాటలతో కాంగ్రెస్ నాయకులు గ్రామాలకు వస్తున్నారని, వారి మోసపూరిత విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని కోరారు. ఈ ఎన్నికల్లో ప్రజలు తనను మరోసారి గెలిపిస్తే సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. కాగా, మునిసిపాలిటీలోని పలు కాలనీల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు కుటుంబాల వారు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



మణుగూరు పట్టణంలో బీఆర్ఎస్‌లో చేరిన వారితో ప్రభుత్వ విప్, పార్టీ అభ్యర్థి రేగా

# రాష్ట్రంలో మళ్లీ గెలిచేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

- నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కొత్త మ్యానిఫెస్టో అమలు
- పథకాల లబ్ధిదారులంతా ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే ఉన్నారు
- టేకులపల్లి ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్

టేకులపల్లి, నవంబర్ 27: రాష్ట్రంలో మళ్లీ గెలిచేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఇల్లెందు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి హరిప్రియానాయక్ స్పష్టం చేశారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సీఎం కేసీఆర్ కొత్త మ్యానిఫెస్టోను అమలుచేస్తారని అన్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులంతా ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే ఉన్నందున ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తిరుగులేదని అన్నారు. టేకులపల్లి మండలంలో సోమవారం పర్యటించిన ఆమె.. మద్రాస్‌తండా, కొండంగలబోడ, బిల్లుతండా, చింతలంక, శంభునిగూడెం, చంద్రుతండా, కొత్తతండా (జీ), గొల్లపల్లి గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా ముందుకు సాగుతున్నాయని అన్నారు. అవి అలాగే మరింత ముందుకు కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని తేల్చిచెప్పారు. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని అన్నారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు భూక్యా రాధ, బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్, బోడ బాలునాయక్, బానోత్ రామానాయక్, బానోత్ కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, ధరావత్ బాలాజీ, ఇస్లావత్ బాలునాయక్, దళపతి శ్రీనివాసరాజు, జాలది అప్పారావు, భూక్యా బాలకృష్ణ, భూక్యా రమేశ్, భూక్య పాపానాయక్, మాలోత్ రాజేందర్, ఆజ్మీరా గలక, మాలోత్ సురేందర్, ఈసల ఉపేందర్ బాబు, బానోత్ అలియనాయక్, ఆమెడ రేణుక, ఉండేటి బసవయ్య, చేతుల భద్రయ్య, మాలోత్ పూల్‌సింగ్, బర్మవత్ శివకృష్ణ, భూక్యా రాజా, గుగులోత్ కృష్ణ, బానోత్ రవికుమార్, భూక్య రమేశ్, ఆమెడ నాగభూషణం, ఆంతోటి రాకేష్, కాలే అభినయ్, కుమ్మరి కిరణ్, హనుమంతు, సురేశ్ బోడా రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్